భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

9, డిసెంబర్ 2025, మంగళవారం | భారత్ సమాచార్

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కి సన్మానం




భారత్ సమాచార్, మెదక్ జిల్లా: నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ స్నేహబంధం వారి ఆధ్వర్యంలో మేడి వన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారికి ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ గవర్నర్ అమర్నాథ్ రావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, రాఘవేందర్ రావు, వాసుదేవరావు వారి సమక్షంలో సీనియర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పెద్దవారిని గౌరవించడం ఎంతో సంతోషకరంగా ఉందని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ కి ఇచ్చిన భవనాన్ని సగంలోనే ఆపేయడం జరిగిందని, అతి త్వరలో భవనాన్ని పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, బుచ్చేష్ యాదవ్, జైపాల్ రెడ్డి, అశోక్, లైన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar